# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 27-09-2025 సమయం : సాయంకాలం 6 గం. 10ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.
- ❖ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16న రాష్ట్రంలో పర్యటించనున్నారు.
- ❖ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ రోజుతో ముగిశాయి.
- ❖ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్.. మనసులోని మాట" కార్యక్రమం 126వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.

=====================

అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై శాసనసభలో ముఖ్యమంత్రి ఈరోజు ప్రసంగించారు. తల్లికి వందనం పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేశామని.. ఇందుకోసం 10 వేల 90 కోట్ల రూపాయలను ఖర్చు చేశామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పేరిట పెద్ద ఎత్తున ఫించన్లు రాష్ట్రంలోని దాదాపు 63 లక్షల 50 వేల మందికి పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇక అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఆ రోజున ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి వివరిస్తూ...

(వాయిస్ 35 సెకన్లు)

=====================

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. రాష్ట్రంలోని కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని ప్రధానమంత్రి దర్శించుకోనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి

కె. పవన్ కల్యాణ్ తో కలిసి కర్నూలులో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అదే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

=====================

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈరోజుతో ముగిశాయి. ఈ సమావేశాల్లో శాసన మండలి మొత్తం 6 బిల్లులకు ఆమోదం తెలిపిందని ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు వెల్లడించారు. న్యాయ విద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించిన బిల్లుతో పాటూ ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు-2025ను కూడా శాసనమండలి ఆమోదించిందని తెలిపారు. అలాగే ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించిందన్నారు. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు. ఇక మరోవైపు శాసనసభ 8 రోజుల పాటు సమావేశాలు నిర్వహించిందని, మొత్తం 45 గంటల పాటు సభా కార్యకలాపాలు జరిగాయని, 55 నక్షత్రపు గుర్తు ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారని సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. అనంతరం సభను నిరవధిక వాయిదా వేశారు.

=====================

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్.. మనసులోని మాట" కార్యక్రమం 126వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.. "మన్ కీ బాత్" తెలుగు అనువాదం ప్రధానమంత్రి ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, తిరిగి రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాల ద్వారా ప్రసారం కానుంది.

=====================

దేశంలో గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో విశేష అభివృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా సుపరిపాలనకు అధిక ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. "సేవా పర్వ్" పేరుతో వాటిపై ఆకాశవాణి విశాఖపట్టణం ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. అందులో భాగంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిపై ఒక కథనాన్ని ఇప్పుడు విందాం..

(వాయిస్ 100 సెకన్లు)

=====================

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన `స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్` పేరిట పశ్చిమ గోదావరి జిల్లాలో వైద్య శిబిరాలను గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 10 నుంచి 12 ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఇక పెంటపాడు అంగన్ వాడీ కేంద్రంలో ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు, ఐసీడీఎస్ అధికారులు ఆరోగ్య సంరక్షణపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపాడు మండల వైద్యాధికారిణి యు. వి. రాణి ఆకాశవాణితో మాట్లాడుతూ...

(వాయిస్ 28 సెకన్లు)

=====================

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన నేపథ్యంలో స్థానిక వ్యాపారులకు, వినియోగదారులకు చేకూరిన ప్రయోజనాలను తెలుసుకునేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఈ రోజు

గుంటూరులో క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించారు. గుంటూరు నగరంలోని వన్ టౌన్ లో గల స్థానిక బజార్ లో `సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్` పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వ్యాపారులతో కేంద్రమంత్రి ముచ్చటించారు.

======================

ఉత్తర అండమాన్ సముద్రంలో సెప్టెంబర్ 30న ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో అక్టోబర్ ఒకటవ తేదీ నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి ఎం. వెంకట్రావ్ వెల్లడిస్తూ...

(వాయిస్ 25 సెకన్లు)

======================

======================